News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :155 | ఖమ్మం | సోమవారం, జూలై 13, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## వయనాడ్‌ను రాజకీయ మనుగడ కోసమే వాడుకుంటున్నారు



- విదేశాల్లో కుట్రలు చేస్తున్నారంటూ ఆరోపణ
- కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఫైర్
- వయనాడ్ కొండచరియల ఘటన తర్వాత రాహుల్ అక్కడికి వెళ్లలేదని విమర్శలు
- రాజకీయ లబ్ధి కోసమే వయనాడ్‌ను వాడుకుంటున్నారని ఆరోపణలు

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్

- రక్షణ రంగంలో కేంద్రం కీలక సంస్కరణలు
- అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీలో ప్రైవేట్ కంపెనీలకు అవకాశం
- రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కేంద్రం కొత్త వ్యూహం
- ఎగుమతులు, స్వదేశీ తయారీ సామర్థ్యం పెంపే ప్రధాన లక్ష్యం





# కరవు సమస్యను జఠిలం చేయొద్దు



- నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు
- నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్
- కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా

హైదరాబాద్

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు. మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా హరీశ్ రావు ప్రశ్నించా రు. రైతుల కోసం నీళ్లు అడిగితే - మిగతా 3లో



## ఇరాన్ ప్రతీకార చర్యలు...

- అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హర్మూజ్ మూసివేత
- మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా
- అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు
- జోర్డాన్, ఖతార్, ఒమన్‌లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు
- హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటన
- తమపై దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

# వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం

- ఈ కూరగాయలు సాగు చేస్తే మేలు!
- ఎల్‌నినో ప్రభావం వల్ల సరిపడా కురవని వర్షాలు
- వానలు లేకపోవడంతో భూగర్భ జలాలు పడిపోయి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం
- వ్యవసాయం చేయడానికి ఆసక్తి కనబరచని రైతులు



హైదరాబాద్

వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు స్వల్పకాలిక ఉద్యాన పంటలు పండిచడం వల్ల నీటి ఎద్దడిని అధిగమించవచ్చని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎంపీ మధుసూదన్ అన్నారు. ఎల్?నినో ప్రభావంతో అవసరమైనంత మేర వర్షాలు కురవడం లేదని వాతవరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఉద్యాన పంటల సేద్యం పెరగనున్న నేపథ్యంలో ఆయన ఈటీవీ భారత్?తో మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఏవీ పండించాలో తెలిసేలా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అవి ఆయన మాటల్లోనే, గత సంవత్సరం క్వింటా మిర్చి రూ.21 వేలకు పైగా ధర పలికింది. ధరలు బాగున్నా ఎల్?నినో కారణంగా సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం లేదు. వర్షాపాతం తగ్గినట్లయితే భూగర్భ జలాలు పడిపోయి నీటి ఎద్దడి నెలకొంటుందని రైతులు ఆశించినంత స్థాయిలో ఆసక్తి కనబరచడం లేదు. ఐసీఎంఆర్ సూచనల ప్రకారం ప్రతి వ్యక్తి రోజూ 300 గ్రాముల కూరగాయలు తీసుకోవాలి. ఖమ్మం జిల్లాలో ఉన్న జనాభా ప్రకారం 30 వేల ఎకరాల్లోనే పండించారు. ఈసారి సాగు విస్తీర్ణం రెట్టింపు - మిగతా 3లో

## నకిలీ 'బనారసీ' చీరల ముప్పు

- కోట్ల వ్యాపారం జరుగుతున్నా ఉపాధి కోల్పోతున్న లక్షలాది నేత కార్మికులు!
- నకిలీ బనారస్ చీరలతో తీవ్రంగా దెబ్బతిన్న అసలైన చీరల మార్కెట్
- ఉపాధి కోల్పోయిన 4 లక్షల మంది వరకు నేత కార్మికులు
- ఒరిజినల్ బ్రాండ్‌కు క్యూఆర్ కోడ్ వ్యవస్థ తీసుకురావాలని విజ్ఞప్తి





## మంత్రిగారికే షాక్..

- చిల్లర లేదని బస్సు దింపేసిన కండక్టర్!
- మారువేషంలో బీఎంటీసీ బస్సు ఎక్కిన కర్ణాటక రవాణా మంత్రి
- టికెట్ కోసం చిల్లర ఇవ్వలేదని బస్సు దిగిపొమ్మన్న కండక్టర్
- మాస్క్ ధరించడంతో మంత్రిని గుర్తుపట్టని బస్సు సిబ్బంది

# ఫ్లైఓవర్ల కింద విద్యుత్ ఉప కేంద్రాలు

- హైదరాబాద్‌లో నిర్మించేందుకు సన్నాహాలు
- పలు ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటు
- తొలుత మూడు ప్రాంతాల్లో నిర్మాణం
- స్థల కొరత ఉన్న ప్రదేశాల ఎంపిక
- ప్రజా భద్రత కోసం చర్యలు తీసుకుంటామన్న అధికారులు
- హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల కింద విద్యుత్ ఉప కేంద్రాలు



హైదరాబాద్

వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో భూములకు ఏ మేరకు ధరలు పలుకుతున్నాయో ఇటీవల సర్కారు వేలం ద్వారా స్పష్టమవుతోంది. రూ.వందల కోట్ల విలువైన స్థలాలను ప్రైవేట్ భూయజమానులు మల్టీ పర్పస్ కోసం వినియోగించే పద్ధతులనే ప్రభుత్వం కూడా పాటించాలని యోచిస్తోంది. దీని కోసం నగర వ్యాప్తంగా నిర్మించిన భారీ ఫ్లైఓవర్ల కింది ప్రదేశాలను ఎంచుకుంది. పలు ప్రాంతాల్లో వీటి కింద విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటివరకు నగరంలోని ఫ్లైఓవర్ల కింద పూల మొక్కలు పెంచడం, చిన్నారులకు ఆటస్థలాలు, వాహనాల పార్కింగ్ చేయడం కోసం కేటాయించడం చూశాం. ఇకపై ఆ స్థలాల్లో 33/11 విద్యుత్ ఉపకేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నగరం అంతటా వివిధ ఫ్లైఓవర్ల కింద పది వరకు సబ్‌స్టేషన్లను నిర్మించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) ప్రణాళికలు రూపొందించింది. మొదట మూడు ప్రాంతాల్లో నిర్మాణం ప్రారంభం కానుంది. ఇందుకోసం ఫ్లైఓవర్ల కింద అనువైన స్థలాలను ఇప్పటికే అధికారులు గుర్తించారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలోకి వచ్చే పది - మిగతా 3లో



# వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్

- హైదరాబాద్‌కు 3 కొత్త కారిడార్లు..
- తొలి సర్వీస్ ఎక్కడి నుంచి ఎక్కడికంటే?
- ల2027 ఆగస్టు 15 నుంచి దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్
- సూరత్-బిలిమోరా మార్గంలో మొదటి సర్వీస్ ప్రారంభం
- హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లు
- ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి
- తెలంగాణలో పలు రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

# పచ్చని పొలాల గుండా ప్రాజెక్టు గుబులు పుట్టిస్తున్న బుల్లెట్ రైలు

**బుల్లెట్‌రైలు మార్గానికి మార్కింగ్ వేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం**

**పంట పొలాల మధ్య నుంచే ముంబయికి మార్గం**

**శంషాబాద్ మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం**



సాధారణంగా హైదరాబాద్? నుంచి బెంగళురుకు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తే 9 నుంచి 11 గంటల్లో చేరుకో గలుగుతాం. రైలు మార్గంలో ప్రయాణించాలంటే సుమారు 10 గంటల సమయం పడుతుంది. అదే బుల్లెట్? రైళ్లు అందుబాటులోకి వస్తే కేవలం రెండు గంటల్లోనే ఆ గమ్యాన్ని చేరుకో గలుగుతాం. అయితే బుల్లెట్? రైల్? కారిడార్ల నిర్మాణానికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. హైదరాబాద్ నగర శివారుల్లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబయికి బుల్లెట్? రైలు మార్గాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు యంత్రాంగం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే సంబంధిత అధికారులు ప్రాజెక్టుకు సంబంధించి మార్కింగ్ చేస్తోన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ నిర్మాణం జరిగే మార్గమంతా వ్యవసాయ పొలాల మధ్యలో నుంచే వెళ్తోంది. దీంతో అన్నదాతల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

### 600 ఎకరాల భూమి కేటాయింపు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఏడు బుల్లెట్ రైల్? కారిడార్లలో తెలంగాణలో మూడు రూట్లు ఏర్పాటవుతున్నాయి. ఇదే విషయాన్ని సంబంధిత రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ కూడా చెప్పారు. శంషాబాద్?లోని రాజీవ్?గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరిలోని బహదుర్?గూడ ప్రాంతంలో బుల్లెట్? రైల్? ప్రాజెక్టు కోసం ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం 600 ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడి నుంచి మూడు బుల్లెట్? ట్రైన్? కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

### పంట పొలాల మధ్య నుంచే మార్కింగ్

ఇందులో భాగంగానే హైదరాబాద్-అమరావతి-చెన్నై, శంషాబాద్-ముంబయి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో ముంబయి మార్గానికి సంబంధించి బహదూర్‌గూడ వద్ద మొదలై మొయినాబాద్, చేవెళ్ల, వికారాబాద్ మీదుగా ఈ కారిడార్‌ను నిర్మించను న్నారు. పదిరోజులుగా దీనికి సంబంధించి రైల్వే యంత్రాంగం ప్రాజెక్టు చేపట్టే ప్రాంతాలపై మార్కింగ్‌లు వేస్తున్నారు. శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి, చౌదరిగూడ, కేబీదొడ్డి గ్రామాలతో పాటు మొయినాబాద్ మండలంలోని సురంగల్, అమ్డాపూర్, కేతిరెడ్డిపల్లి కూడళ్లల్లో మార్కింగ్‌లు వేశారు. రైలు అత్యంత వేగంతో ప్రయాణించనున్న నేపథ్యంలో మార్గంలో వంకరలు లేకుండా చూస్తున్నారు. దీనిలో భాగంగా ఎలాంటి వంకరలు లేకుండా ప్రతి 5 కి.మీ. ఒక చోట మార్కింగ్ వేస్తున్నారు. ఈ మార్కింగ్‌లు పచ్చటి పంట పొలాల మధ్య నుంచే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నాలుగు వరుసల్లో నిర్మాణాలు

ప్రస్తుతం మార్కింగ్ చేస్తున్న బుల్లెట్ రైలు మార్గాన్ని నాలుగు వరుసల్లో నిర్మించనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం దాదాపు 300 అడుగుల వెడల్పుతో భూసేకరణ చేసే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే ఈ నిర్మాణం చేపట్టే మార్గాల్లో చిన్న, సన్నకారు రైతుల భూములే అధికంగా ఉండటం గమనార్హం. ఒకవేళ ఇదే కార్యరూపం దాలిస్తే అన్నదాతలు భూములు కోల్పోయే ప్రమాదముంది. అయితే రైతులకు ఏమేర పరిహారం అందుతుంది అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. రెవెన్యూ అధికారులకు సైతం ఈ విషయంలో స్పష్టత లేదు. బుల్లెట్ ట్రైన్ మార్గానికి ఇరువైపులా సర్వీసు రోడ్లు సైతం అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. శంషాబాద్ మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.

### తెలంగాణకు గేట్‌వేగా

ఇంతవరకు శంషాబాద్ అంటే కేవలం ఓ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే. అయితే ఈ ప్రాంతం తెలంగాణ రవాణా వ్యవస్థకు కేంద్ర బిందువుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. విమానం, హైస్పీడ్ రైలు, మెట్రో, అంతర్జాతీయ స్థాయి బస్? టెర్మినల్? ఇలా అన్నిరకాలు రవాణాసౌకర్యాలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రోడ్డు, మెట్రో, హైస్పీడ్? రైలు, విమానం వంటి రవాణా సౌకర్యాలు ఒకే చోట ఉండటం దేశంలో మరెక్కడా లేదు. ఇది పూర్తయితే ఈ ప్రాంతం భవిష్యత్? నగరాలకు ప్రణాళికలకు జాతీయ మోడల్?గా మారుతుంది. అయితే వాటి నిర్మాణ ప్రాంతాల్లోని రైతులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భూగర్భ జలాలు అట్టడుగుకు హైదరాబాద్ ప్రజలకు ట్యాంకర్లే దిక్కు!




ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్రంగా నీటి కరవు పీడిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని సాగు, తాగు నీటికే కాకుండా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ప్రజలను కంటతడి పెట్టిస్తోంది. ఇటీవల హైదరాబాద్? మహానగరంలోని కూకట్‌పల్లికి చెందిన రమేష్, నాలుగేళ్ల కిందట తన ఇంటి నిర్మాణ సమయంలో ఒక బోర్‌వెల్ వేయించారు. 1,000 అడుగుల లోతులో వేయగా, మొదట్లో సమృద్ధిగా నీరు లభించింది. అయితే, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అది ఎండిపోయింది. దాంతో, సమీపంలోనే ఆయన మరో బోర్‌వెల్‌ను 1,200 అడుగుల లోతు వరకు వేయించడానికి దాదాపు రూ.6 లక్షలు ఖర్చు చేశారు.

అల్విన్ కాలనీకి చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగి ఇంటి నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో రెండు వేర్వేరు చోట్ల 1,000 అడుగుల లోతు వరకు బోర్లు వేసినా నీరు పడలేదు. దాదాపు రూ.10 లక్షలు నేల పాలయ్యాయి. ఇప్పుడు ఆయన మరో ప్రదేశంలో మరింత లోతుగా బోరు వేయడానికి ప్రయత్నిస్తున్నారు.

### పెరుగుతున్న నీటి బిల్లుల భారం

మహానగరంలో వేసవిలో తరచూ నీటి ఎద్దడి ఎదురవడం సహజమే. కానీ, ఈ సంవత్సరం కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఎల్ నినో ప్రభావం కావచ్చు లేదా వర్షపాతం లోపం కావచ్చు. నగరం మాత్రం ప్రస్తుతం తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నగరవాసులు ఇప్పుడు పూర్తిగా వాటర్ బోర్డు సరఫరా చేసే నీరు, ప్రైవేట్ ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. దీనివల్ల నీటి బిల్లులు భారీగా పెరిగాయి. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి.

### జల మండలి నుంచే 18 వేల ట్యాంకర్లు

మహానగరంలో 60 శాతం బోరు బావులు వట్టిపోయాయి. మహానగర పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాలు మినహాయించి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల్లో భూగర్భ జలాలు దారుణ స్థితికి చేరుకున్నాయి. జులై మాసం మధ్యకి చేరుకున్నా కూడా జల మండలి నుంచి రోజుకు 18 వేల నీటి ట్యాంకర్లు బుక్ అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక ప్రైవేట్ ఈ సంఖ్యకు రెట్టింపు ట్యాంకర్లు సరఫరా చేస్తుండొచ్చని అంచనా.

### అడ్డగోలుగా బోర్‌వెల్స్ తవ్వకం!

కోర్ అర్బన్? రీజియన్ (క్యూర్) పరిధిలో దాదాపు 30 లక్షల భవనాలు ఉంటాయని అంచనా. ప్రతి ఇంటి నిర్మాణ సమయంలో ఒక బోర్‌వెల్ వేస్తున్నారు. కొన్నాళ్లకు అది ఎండిపోతే మరొకటి వేస్తున్నారు. దీనివల్ల భూగర్భ జలమట్టాలు నామమాత్రంగా మిగిలాయి. అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలలో, సగటున 8.5 అంగుళాల వ్యాసం గల పెద్ద బోర్‌వెల్‌లను సుమారు 2 వేల అడుగుల లోతు వరకు తవ్వుతున్నారు.

### యజమానుల నుంచి ముడుపులు

నగరవ్యాప్తంగా భారీ బోర్‌వెల్ డ్రిల్లింగ్ యంత్రాలు అనుమతులు లేకుండానే యథేచ్ఛగా పనిచేస్తున్నాయి. బోరు బావులు తవ్వకునేందుకు అనుమతులను స్వయంగా అధికారులే ఇవ్వలేదని చెబుతున్నప్పటికీ, స్కై టవర్స్?ల్లో భారీ ఎత్తున బోర్లు వేస్తున్నారు. దీనికి తోడుగా బల్క్? కనెక్షన్‌ల కోసం జలమండలి నుంచి అనుమతులు పొందుతున్నారు. బోర్లు తవ్వుతున్న ఆయా యజమానుల నుంచి అధికారులు లంచాలు తీసుకుని, ఈ సమస్యను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు.

### అస్తవ్యస్తమైన తాగునీటి సరఫరా

జలమండలి తాగునీటి సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కొన్ని ప్రాంతాలకు ఒక రోజు విడిచి ఒక రోజు నీరు అందుతుండగా, ఇతర కాలనీలకు రెండు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా అవుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ప్రాంతాలలో, పెద్ద భవనాలకు ఎక్కువ సేపు నీరు అందుతుండగా, పక్కనే ఉన్న కాలనీలకు మూడు రోజులకు ఒకసారి మాత్రమే నీరు వస్తోంది. ఇటీవల, ఆయా ప్రాంతాల నివాసితులు నిరసన చేస్తూ, నీటి ట్యాంకర్లను అడ్డుకున్నారు. నగరంలో చాలా మంది ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. దీంతో ప్రైవేట్ వ్యాపారులు రూ.కోట్లు దండుకుంటున్నారు. జంట జలాశయాల పరీవాహక ప్రాంతాలలోని శిఖం భూముల్లో అక్రమంగా బోర్లు తవ్వి, విచక్షణారహితంగా నీటిని తోడుతున్నారు. నగరానికి నీటి సరఫరా కోసం వారు వ్యవసాయ బోర్లను కూడా లీజుకు తీసుకుంటున్నారు.

### రోజుకు 500 ఎమ్‌జీడీల భూగర్భ జలం

క్యూర్ పరిధిలోని మొత్తం 14.50 లక్షల నీటి కనెక్షన్‌లు ఉన్నాయి. రోజువారీగా 550 మిలియన్ గ్యాలరీ పర్ డే (ఎమ్‌జీడీ) నీటిని సరఫరా చేస్తున్నారు. కానీ, రోజూ నగరానికి 1,876 మిలియన్ లీటర్లు అవసరమవుతోంది. ఇందులో సుమారు సుమారు 500 ఎమ్?జీడీల భూగర్భ జలాలను తోడుతున్నారు. నగరంలో ప్రస్తుతం 30 లక్షలకు పైగా బోర్లు వినియోగంలో ఉన్నాయి. కేవలం జలమండలి నుంచే రోజూ 18,500 ట్యాంకర్ల సరఫరా చేస్తున్నారు.

## ఫ్లైఓవర్ల కింద విద్యుత్ ఉప కేంద్రాలు

-మొదటిపేజీ తరువాయి

సర్కిళ్లలో ఇప్పటికే సుమారు 450 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. నగర శివార్లలో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి స్థల కొరత లేనప్పటికీ, ప్రధాన నగరంలో ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో మాత్రం తీవ్రమైన కొరత ఉంది. ఈ నేపథ్యంలో, స్థలాలు లేని ప్రాంతాల్లోని ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడానికి జీహెచ్?ఎమ్?సీ కూడా అంగీకరించిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ టీజీఎస్?పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, డైరెక్టర్ వి. శివాజీలు జీహెచ్?ఎమ్?సీతో రెండు రోజుల కిందట జరిపిన చర్చలు జరిపారు. ఈ మేరకు పది ప్రాంతాల్లోని ఫ్లైఓవర్ల కింద స్థలాన్ని కేటాయించేందుకు ఈ ఒప్పందం కుదిరింది.

మిగితా వాటి కోసం సన్నాహాలు : డిమాండ్‌కు అనుగుణంగా ముందుగా కొండాపూర్ ఫ్లైఓవర్ కింద 2 నుంచి 3 పిల్లర్ల మధ్య ఒక సబ్‌స్టేషన్‌ను, అలాగే అదే వరసలో 59 నుంచి 61 మధ్య పిల్లర్ల మధ్యలో మరొక సబ్‌స్టేషన్‌ను నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. నల్లగండ్లలో నిర్మించేందుకు మంజూరు చేసిన సబ్‌స్టేషన్‌ను ఇప్పుడు గచ్చిబౌలి ఫ్లైఓవర్ కింద ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో ఏడు సబ్‌స్టేషన్ల కోసం స్థలాలను గుర్తించే పనిలో ఇంజినీర్లు ప్రస్తుతం ఆపరేషన్స్ సర్కిల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నారు.

### భద్రత సంగతి ఏమిటి

వీటిని ఇండోర్ సబ్‌స్టేషన్ల తరహాలోనే నిర్మించనున్నారు. అలాగే వీటిలో 12.5 మెగా వోల్ట్ ఆంపియర్ (ఎంవీఏ) నుంచి 16 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తారు. ఒక్కో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.7 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు ఖర్చు కావొచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే, రహదారి మధ్యలో ప్రజలకు అత్యంత సమీపంలో ఏర్పాటు కానున్న వీటి నుంచి భద్రత గురించి కూడా ఓ అధికారి వివరించారు. ప్రస్తుతం అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, డ్రై టైప్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలా లేక ఆయిల్ నింపిన వెట్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలా అనే దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శివాజీ తెలిపారు.

## వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్..

భారతదేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సేవలు 2027 ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) కారిడార్‌లో భాగంగా సూరత్-బిలిమోరా మధ్య తొలి సర్వీసును నడపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మార్గం దేశంలోనే మొట్టమొదటి హై-స్పీడ్ రైలు మార్గంగా నిలవనుంది. 508 కిలోమీటర్ల పొడవైన ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌ను దశలవారీగా ప్రారంభిస్తారు. సూరత్-బిలిమోరా సెక్షన్ ప్రారంభమైన తర్వాత, మిగిలిన మార్గాలైన వాపి-సూరత్, వాపి-అహ్మదాబాద్, అహ్మదాబాద్-థానే, చివరగా పూర్తిస్థాయిలో అహ్మదాబాద్-ముంబై మార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునేందుకు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు రెండు ఆర్థిక రాజధానుల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, కారిడార్ వెంబడి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలో హై-స్పీడ్ రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రణాళికలను కూడా వైష్ణవ్ వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. పుణె-హైదరాబాద్, హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు మార్గాలు ఇందులో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు దక్షిణాది రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని పెంచుతాయి. వీటితో పాటు హైదరాబాద్-ముంబై మధ్య కూడా మరో హై-స్పీడ్ రైలు మార్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నగరానికి మూడు హై-స్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్లను కేటాయించారు. ఇవి నగరం రూపురేఖలను పూర్తిగా మారుస్తాయి" అని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ నెట్‌వర్క్ తెలంగాణలోని అనేక జిల్లాల మీదుగా ప్రయాణిస్తూ, రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని తెలిపారు. ఇదే సమయంలో 'నవ్-నిర్మాణ్' కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 261 రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట్, హైటెక్ సిటీ వంటి కీలక స్టేషన్లను ఈ పథకం కింద ఆధునికీకరిస్తున్నట్లు ఆయన వివరించారు.

## కరవు సమస్యను జఠిలం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పంటల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శించారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు. నీళ్లు ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెప్తున్నారన్న హరీశ్‌రావు మేడిగడ్డ వద్ద కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. రూ.8.50 కోట్లతో కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని, వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం పని చేస్తోందని అన్నారు. రాజకీయాలకు పోయి కరవు సమస్యను జఠిలం చేయొద్దని సూచించారు.

### ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులు

బీఆర్ఎస్ పదేళ్లలో కొత్తగా 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని, మహబూబ్‌నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తికి నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమేనని, 2023 నాటికి ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులకు పెరిగిందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. చెప్పేందుకు విషయం లేకనే రేవంత్ రెడ్డి బూతులకు దిగారని, జారుడుబండపై ఉన్నందునే రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదని విమర్శించారు. షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని, ప్రశ్నించిన వాళ్ల రక్తం పారిస్తానని సీఎం అంటున్నారని ఆరోపించారు.

## వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

కానుంది. అయితే రైతులు ఎలాంటి సలహాలు, సూచనలు, ముందు చూపు పాటించకుండా దీర్ఘకాలిక పంటలు వేస్తే ఏదో ఒక దశలో ఎల్?నినో కారణంగా నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకోసం తక్కువ కాలంలోనే పండేవి పండించడం మంచిది. అవి టమాట, కాకర, బెండ, సోర, బీర, గోరుచిక్కుడు, ఆకుకూరలు పండించాలి.

### ఆయిల్‌పామ్‌కు మంచి రోజులొచ్చాయి

ప్రస్తుతం నూనెకు ఉన్న డిమాండ్ కారణంగా ఆయిల్ పామ్ సేద్యం పెరగాల్సిన అవసరముంది. ఖమ్మంలో 43 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం కొత్తగా 14,500 ఎకరాల్లో పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం రైతులకు రాయితీ కల్పిస్తున్నారు. కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు, మేం ఇటీవల ప్రజలకు 3,500 విత్తన పొట్లాలను పంపిణీ చేశాం. బీరకాయ, దొండకాయ, కాకరకాయ వంటి పంటల కోసం పాదుల ఆధారిత సాగు విధానాన్ని (ట్రెల్లిస్) ఏర్పాటు చేసుకునే రైతులకు మేం రాయితీలను అందిస్తున్నాం. ఒక ఎకరం విస్తీర్ణంలో ఈ విధానాన్ని ఏర్పాటు చేయడానికి రూ.2 లక్షల ఖర్చు అవుతుంది. దీనిపై రూ.1 లక్ష రాయితీ వర్తిస్తుంది. అలాగే బిందు సేద్యం పరికరాలను ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం రాయితీతో సరఫరా చేస్తున్నాం. త్వరలో కూరగాయల రైతులకు 50 శాతం రాయితీతో ప్లాస్టిక్ క్రేట్‌లను కూడా పంపిణీ చేయనున్నాం

## ధర్మసాగర్ రిజర్వాయర్ లో గోదావరి ఎత్తిపోతల పథకం నీటి పంపివ్వును పరిశీలించిన స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి .





**సీకే న్యూస్ జూలై 12 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లోకి గోదావరి ఎత్తిపోతల పథకం , నీటి పంపింగ్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో కలిసి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం గోదావరి నుండి ఎన్ని పంపులు నడుస్తున్నాయి, ఇంకా పంపింగ్ చేయాల్సిన మోటార్లు ఎన్ని, పంపింగ్ చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అనే విషయాలపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,దేవాదుల ఎత్తిపోతల పథకం ఉమ్మడి వరంగల్ జిల్లా వరప్రదాయినిగా మారిందని తెలిపారు. 2003లో ఉమ్మడి రాష్ట్రంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నేను నాటిన చిన్న మొక్క నేడు మహా వృక్షంగా ఎదిగి ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6లక్షల ఎకరాలకు సాగు నీరు, త్రాగు నీరు అందిస్తోందని కొనియాడారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రారంభించిన నాటి నుండి పూర్తి అయ్యే వరకు ప్రత్యక్ష రాజకీయాలలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. నా రాజకీయ జీవితమంలో అత్యంత సంతృప్తి కలిగించింది కూడా దేవాదుల పథకమే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలే వేసుకోవాలని ఒకవేళ వారి సాగు చేయాల్సి వస్తే ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి పాటించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులు అర్థం చేసుకొని రైతులు సహకరించాలని కోరారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని దేవాదుల పంపింగ్ ను నిరంతరం సమీక్షిస్తున్నారని తెలిపారు. నేటి నుండి నెల రోజుల పాటు నిరంతరాయంగా దేవాదుల లోని అన్ని ఫెజ్ ల ద్వారా పంపింగ్ జరుగుతుందని అన్నారు. ఈ నెల రోజులలో ధర్మసాగర్, స్టేషన్ ఘనపూర్, నవాబ్ పేట, అశ్వరావుపల్లి, చిటకోడూరు, బొమ్మకూరు రిజర్వాయర్లు నింపే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రైతులు పంట సాగు చేసుకోవడానికి 15రోజులలో కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేస్తామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పంపింగ్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 3లక్షల ఎకరాలకు సాగు నీరు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి, నీటి పారుదల శాఖ అధికారులకు రైతులు సహకరించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిఈ సుధీర్, ఎస్ఈ సీతారాం, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నీటి పారుదల శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వల్లెపు సంపత్ నియామకం



**ధర్మసాగర్, జూలై 12 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల వడ్డెర సంఘం నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడు, చైర్మన్ శివరాత్రి ఐలు మల్లు, రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామానికి చెందిన వల్లెపు సంపత్‌ను ధర్మసాగర్ మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా నియమించారు.ధర్మసాగర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా వల్లెపు సుధాకర్, మండల కార్యదర్శిగా ధారంగుల కుమారస్వామిని నియమించారు.మండల స్థాయిలో పూర్తి కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ,వడ్డెర సంఘం అభివృద్ధి, సంక్షేమం,సామాజిక ఐక్యత కోసం నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా కమిటీ సభ్యులు,మండల నాయకులు,సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొని నూతనంగా నియమితులైన వారిని అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు



**సికె న్యూస్ ప్రతినిది పాలేరు :** కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ (బూత్ లెవెల్ ఏజెంట్) సూపర్‌వైజర్ల అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు సూపర్‌వైజర్లుగా నియమితులైన వారికి ఈ సమావేశంలో 'ఎస్ ఐ ఆర్' ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన నాగ సీతారాములు హాజరై అవగాహన కల్పించగా, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొని నియమితులైన సూపర్‌వైజర్లకు దిశా నిర్దేశం చేశారు.

## ప్రశ్నిస్తే హింసను ప్రేరేపించేలా సీఎం ప్రవర్తన

- చంద్రబాబుకు ఉన్న నీటి సోయి రేవంత్‌కూ రావాలి
- ఉచిత కరెంటును ఎత్తేయడానికే కొత్త డిస్కం
- సీతారామ ప్రాజెక్టుపై ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలని పువ్వాడ డిమాండ్
- భద్రాచలం ముంపుకు కారణం పోలవరం




**సికే న్యూస్ ప్రతినిది భద్రాచలం :** ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్ తో హింసని ప్రేరేపించేలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. భద్రాది కొత్తగూడెం జిల్లా ఆశ్వాపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో కరువు వస్తుందని మాట్లాడితే రక్తంతో పంటల పండించాలని సీఎం మాట్లాడడం విడ్డూరంగా ఉందని సూచనలు చేసే వారిని రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని విమర్శించారు. వానాకాలంలో రైతు బంధు ఎగ్గొట్టారని 6 సీజన్లలో 3 సీజన్లు రైతుబంధు వేయలేదని షాప్ లో దొరికే యూరియాని యాప్ లో పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నర లక్షల ఆయకట్టు రైతుల కోసం సీతారామ ప్రాజెక్టుకి బీఆర్ఎస్ ప్రభుత్వం 9వేల కోట్లు ఖర్చు చేసిందని రెండున్నర ఏళ్లలో కనీసం 100 కోట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని, ఎంత ఖర్చు పెట్టారో ఎన్ని నిధులు మంజూరు చేశారో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి ఫ్రస్ట్రేషన్ పీక్స్‌కు చేరిందని నాటి సమైక్య పాలకుల వలె తెలంగాణకు అన్యాయం చేస్తూ పరిపాలిస్తున్నారని, పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. రైతులకు 24 గంటలు కేసిఆర్ ఇచ్చిన ఉచిత విద్యుత్తును ఎత్తేయడానికి కొత్త డిస్కంను ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో భద్రాచలం మునిగిపోయే ప్రమాదం ఉందని కాళేశ్వరం వల్ల కాదనే విషయాన్ని రేవంత్ రెడ్డి గ్రహించాలని అన్నారు. తెలంగాణ నీటిని సద్వినియోగం చేసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ నుంచి దిగువకు పోతున్న నీటిని ఆంధ్రప్రదేశ్ లో పట్టిసీమతో చంద్రబాబు కృష్ణా డెల్టాకు తరలిస్తున్నారని గురువుకు ఉన్న సోయి చూసి తెలంగాణలో నీటిని వాడుకునే సోయిలోకి రేవంత్ రెడ్డి రావాలని తెలంగాణ రైతులు, ప్రజల ప్రయోజనాలపై దృష్టి సారించాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు రైతులకు అన్యాయం చేయవద్దని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఘనంగా రీతు హాసిని సారీ ఫంక్షన్.

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో ఈరోజు కాసుల వెంకటేశం గౌడ్ సుజాత వారి కూతురు రీతు హాసిని సారీ ఫంక్షన్ ఘనంగా నిర్వహించినారు ముఖ్య అతిథులుగా బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఆశీర్వదించినారు.



ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.274.79 కోట్లతో మూడు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

### కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 12.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.







భువనగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల సాకారమవుతున్న నేపథ్యంలో రూ.274.79 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న మూడు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు రామన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా శంకుస్థాపన జరిగింది. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ మరియు నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం , జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా అమలవుతున్నాయని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రహదారులు, సాగునీరు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని తెలిపారు.

రూ.274.79 కోట్లతో మూడు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం భువనగిరి నియోజకవర్గ అభివృద్ధిలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.

అదేవిధంగా ఈ నెల 17వ తేదీన ధర్మారెడ్డి కాలువ ద్వారా వేలాది ఎకరాలకు సాగునీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు సాగునీరు అందించి వారి కష్టాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవతో భువనగిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు వలిగొండ--వెలివర్తి--పోచంపల్లి--చౌటుప్పల్ రహదారి, బీబీనగర్--వెంకిర్యాల రహదారి, చిన్నారావుపల్లి--వెంకిర్యాల రహదారి, రేపాక--వీరవెల్లి--యాదాద్రి రహదారి అభివృద్ధి పనులను కూడా మంజూరు చేయాలని కోరారు.

శంకుస్థాపన చేసిన ప్రధాన రహదారి అభివృద్ధి పనులు:
నాగారం--చౌటుప్పల్ రహదారి అభివృద్ధి (ఎస్.లింగోటం నుంచి జాలుకాలువ వరకు 18.5 కి.మీ) -- రూ.21.43 కోట్లు.
భువనగిరి--చిట్యాల నాలుగు లైన్ల రహదారి విస్తరణ (నాగిరెడ్డిపల్లి--టేకులసోమారం--వలిగొండ--రామన్నపేట వరకు 40 కి.మీ) -- రూ.239.75 కోట్లు.
రాయగిరి--మోత్కూర్ రహదారి నుంచి భువనగిరి--చిట్యాల రహదారి వరకు అభివృద్ధి (నాగిరెడ్డిపల్లి--చందుపట్ల--బండసోమారం వరకు 15.5 కి.మీ) -- రూ.13.61 కోట్లు.
ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, గ్రాజూ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల పై కరుణ చూపాలి జీసస్, ఉపసర్పంచ్ రఫీ ప్రార్థన మందిరంలో ప్రార్థించారు,





**జూలై 12 (సీ కే న్యూస్) చేగుంట,** చేగుంట మండల కేంద్రంలో ఆదివారం స్థానిక చర్చి ప్రార్థన మందిరంలో జరుగుతున ఆరాధనలో చేగుంట పట్టణ ఉప సర్పంచ్ పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ భూమిని ఆశీర్వదించు ప్రభువా" అంటూ మన ఊరి జీసస్ ప్రార్థన మందిరంలో ఈరోజు ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి గత 1 ఒక నెల నుంచి వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వర్షాలు పడేలా మమ్ముల ఆశీర్వదించు అంటూ మందిరంలో ప్రార్థన ఏర్పాటు చేశారు.
వర్షాలపై
ప్రియమైన సహోదరీ సహోదరులారా,
దేవుడే ఆకాశం నుంచి వర్షం కురిపించేవాడు. మనం చేసే పాపాల వల్ల, ప్రకృతిని కాపాడుకోకపోవడం వల్లనే కరువు వస్తుంది. మా పాపాలను క్షమించి మంచి వర్షాలు కురిపించి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఈరోజు మనమందరం ఏకమనస్సుతో జీసస్‌ను ప్రార్థిద్దాం.
రైతన్న కడుపు నింపేందుకు, బోర్లు నిండేందుకు, పశు పక్షాదులు దాహం తీరేందుకు కుండపోత వర్షం కురవాలని వేడుకుందాం. ప్రభువు మన ప్రార్థన వింటాడు, కరుణ చూపిస్తాడు.
అనంతరం అందరూ కలిసి కీర్తనలు పాడి, బైబిల్‌లోని "యాకోబు 5:18" -- ఏలీయా ప్రార్థన చేసినప్పుడు మూడున్నర సంవత్సరాలు వర్షం లేకుండా ఉంది, మళ్లీ ప్రార్థన చేస్తే ఆకాశం వర్షం కురిపించింది అనే వాక్యాన్ని చదివి దేవుని సహాయం కోరారు.
ప్రార్థన అంటే నమ్మకం. మన నమ్మకంతో, మన కన్నీటితో చేసే ప్రార్థనకు దేవుడు తప్పకుండా జవాబిస్తాడు. వర్షం కురిసి ఊరు పచ్చగా మారాలని అందరం కోరుకుందాం అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రార్థన మందిర పాస్టర్, సంఘ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు,

# పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం గారి నాయకత్వంలో నెరవేరినది

**కె. టి దొడ్డి మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం
కె. టి దొడ్డి మండలం పరిధిలోని మైలగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

మైలగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు పరశురాముడు లకు
నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారు కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం గారికి మంత్రి గారికి మా ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకుడు గడ్డం కృష్ణారెడ్డి , మాజీ ఎంపీపీ విజయ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ నారాయణ నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, ఉరుకుంద, యుగేందర్ గౌడ్, శేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని గ్రామంలో ఉసికెల సైదులు అరుణ
దంపతులు నూతన గృహ ప్రవేశ మహోత్సవము
ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్
శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు
నామవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఆలయ కమిటీ ధర్మకర్త కొమ్మిని రామారావు
తూము ప్రభాకర్ సూత్రపు రాంబాబు ఇట్టా శ్రీనివాసరావు భవంతి రామారావు ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు హనుమంతు నాయుడు గారు**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామి దేవస్థాన ఆవరణలో కలిగేరి బసప్ప గారి నూతన మహేందర్ ట్రాక్టర్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని,ట్రాక్టర్ ను ప్రారంభించి,యజమానికి శుభాకాంక్షలు తెలిపారు....

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.....

## షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ గుప్తా,షాద్నగర్ బిజెపి ఇంచార్జ్ అందె బాబన్న



- **ప్రతి ఇంటికీ ఎస్ఐర్ ఫారం.. ప్రతి అర్హుడికి ఓటు హక్కు:రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్**
- **ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే ఎస్ఐఆర్ లక్ష్యం:బిజెపి ఇంచార్జ్ అందె బాబన్న**

సి కే న్యూస్ షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, షాద్నగర్ బిజెపి ఇంచార్జ్ అందె బాబన్న,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ గుప్తా ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపాలిటీలోని 9,10, 27, 6 నంబర్ వార్డులోని బూతులను సందర్శించి, ఎస్ఐఆర్ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోందో బీఎల్ఏలు, పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా,ప్రతి ఇంటికీ ఎస్ఐర్ ఫారాలను చేరవేసి, అర్హత ఉన్న ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

అలాగే, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉన్న డూప్లికేట్ ఓటర్లు, అర్హత లేని ఇతర ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని బీఎల్ ఏలకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ ప్యాట అశోక్, శ్రీనివాస్ చారి, వంశీకృష్ణ, అభినయ్ , రవి నాయక్ ,తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సిఫార్సు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన నారపోగులి మల్లికార్జున్ రావు కు చెందిన సుమారు 44వేల రూపాయలు , షైక్ మీరాబి కి చెందిన సుమారు 27వేల రూపాయల సి యం సహాయనిధి చెక్ లను పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి–పానకాలరావు .ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, కాంగ్రెస్ నాయకులు బయ్యన శుభాస్, కాటమనేని పుల్లయ్య,నారపోగు యాకోబు,నారపోగు వెంకటేశ్వర్లు,పోలూరి శ్రీనివాసరావు, మణికల వెంకటేశ్వర్లు, ఆళ్ల అజయ్,జాల శ్రీనివాసరావు కంపాటి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు

## ఆసక్తి కనబరుస్తున్న ప్రతీ ఒక్కరినీ కలిసి, పేరుపేరునా పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు.





**జనసేన పార్టీ లో చేరిన స్థానిక ప్రజలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సి కే న్యూస్ కొత్తగూడెం, చుంచుపల్లి మండలంలో జరిగిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో జనసేన నాయకులు డాక్టర్ శ్రీ గడల శ్రీనివాసరావు సమక్షంలో 200 మంది యువకులు, మహిళలు జనసేన పార్టీ లో చేరారు. రాష్ట్ర నాయకులు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఖమ్మం కోఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ, జనసేన రాష్ట్ర నాయకులు మచ్చా సుధాకర్, మేకల సతీష్ రెడ్డి, సురేష్ రెడ్డి, తనీష్, మంథని సంపత్, గోకుల రవీందర్, బండి నరేష్, తాడికొండ లిఖిత, నల్లా సురేష్, దాసరి రవీష్, షేక్ ఫరీద్, విజయ రామారావు, రాము యాదవ్, హసీనా, జయశ్రీ, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూరేషన్ సరళిని, తనిఖీ చేసిన ట్రైనింగ్ కలెక్టర్లు



జూలై 12 (సీ కే న్యూస్) చేగుంట :2002 ఓటర్ నమోద కార్యక్రమం చేగుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించారు ఓటర్ లిస్ట్ లో మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలించారు, ఈ సందర్భంగా బిఎల్ఓ అధికారులకు అవకతవకలు జరగకుండా చూడాలని, తెలిపారు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలానే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్, సిద్దిపేట ట్రైనింగ్ కలెక్టర్లు, చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫీ, వార్డ్ సభ్యులు, స్థానిక అధికారులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణలో శాంతిభద్రతల వైఫల్యానికి షాబాద్ ఘటన నిదర్శనం -- బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం



జులై (12) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని చెప్పడానికి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన ఆరుగురి దారుణ హత్యలు సజీవ సాక్ష్యమని బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రాత్రి, ఒకే నిందితుడి చేతిలో ఓ మైనర్ బాలికతో పాటు ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు అత్యంత దారుణంగా హత్యకు గురికావడం రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ప్రజల ప్రాణాలు, మహిళల భద్రతను కాపాడాల్సిన ప్రభుత్వం ఈ విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

ముఖ్యమంత్రి మరియు హోంమంత్రి రేవంత్ రెడ్డి గారిని నేరుగా ప్రశ్నిస్తున్నానని, రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఈ ఘటనను ముందుగానే అడ్డుకోవడంలో ఎందుకు విఫలమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

గత మే నెలలో మైనర్ బాలికపై వేధింపుల కేసులో నిందితుడు బి. రాజ్‌కుమార్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైందని, అనంతరం జూన్‌లో బెయిల్‌పై విడుదలైన తర్వాత బాధిత కుటుంబానికి ప్రమాదం ఉండే అవకాశం ఉన్నప్పటికీ అతనిపై నిఘా పెట్టడంలో, బాధితులకు రక్షణ కల్పించడంలో పోలీసులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని అన్నారు.

ఈ ఘటనను కేవలం ఒక వ్యక్తి చేసిన హత్యగా మాత్రమే కాకుండా, ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు పోలీస్ వ్యవస్థ వైఫల్యంతో జరిగిన విషాదంగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా భద్రత, ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ ప్రభుత్వం చేసే ప్రకటనలు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని విమర్శించారు.

బీఎస్పీ తరపున ప్రధాన డిమాండ్లు:
పరారీలో ఉన్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి.
కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు అప్పగించి, చట్ట ప్రకారం వేగంగా విచారణ పూర్తి చేయాలి.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ ప్రారంభించిన సర్పంచ్: తాళ్లూరిస్వప్న.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలో జగన్నాథపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించుకున్న. ౦ని సైదా డఆశ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మలు చేసిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని తెలిపారు. అలాగే గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజా లకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి. గ్రామ శాఖ అధ్యక్షుడు వజ్రాల వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు కిసాన్ సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లయ్య. తాళ్లూరి రమేష్. తోటకూరి సైదేశ్వరావు. తోటకూరి నరసింహారావు. మండిపూడి కిషన్ రావు. అరువురి వెంకటేశ్వర్లు. సింగ్ కిషోర్. ముల్లంగి కోటయ్య. ఉపాధ్యక్షుడు యరమాల ప్రసాద్. గమ్మిడి ప్రసాద్. బీసీ సెల్ అధ్యక్షుడు ఎరుకుల వెంకటేష్. కొత్తపెల్లి హరీష్. అసేన్. సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## SRS మార్ట్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు....



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బీరెల్లి చౌరస్తా నందు ౹=౹ా మార్ట్ నందు షాప్ ను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది..

షాప్ యజమాని ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు..

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్స్ మురళి, పూడూర్ కృష్ణ, శ్రీను ముదిరాజ్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, దౌలన్న, సంగాల నర్సింహాలు, కిట్టు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

- బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు,కేటీ దొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహా వేడుకల్లో లిబాసు హనుమంతు నాయుడు గారు పాల్గొని, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.....

ఈ కార్యక్రమంలో సర్పంచు సాకి డేవిడ్, ఉప సర్పంచు బాసు గోపాల్,నూర్ పాషా, కిష్టప్ప,రాయపురం వీరేష్,యు. తిరుమలేష్, రాజు నాయుడు, నాగరాజు శెట్టి,మల్లాపురం రవి, ఉరుకుందు,రాజ్ గోపాల్,నాయుడు, రాజు,నరసింహులు, గోవిందు, వీరేష్, తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్, హరికృష్ణ, జయన్న, వెంకటప్ప, శివా,వీర,రాఘవేంద్ర మరియు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## హక రైతు సేవా సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు.....



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేట సమీపంలో మాంటిస్సోరి స్కూల్ దగ్గర లిహక ఫార్మర్ సర్విస్ రైతు సేవా కేంద్రం నులిఎమ్మెల్యే శ్రీ బండ్లకృష్ణమోహన్ రెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.

ఎమ్మెల్యే గారికి, చైర్ పర్సన్ గారికి షాప్ యజమాని ఆశోక్ రెడ్డి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...

ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా రైతులకు ఫర్టిలైజర్ అందజేశారు ...

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు విజయ్ రాజారెడ్డి, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, పూడూర్ కృష్ణ, శ్రీను ముదిరాజ్, నాయకులు , మైలగడ్డ చంద్రశేఖర్, హనుమంత్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, దౌలన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార ఎన్నికల్లో ఘన విజయం సాధించిన దీ=హా పార్టీ ప్యానేల్...

- మాచర్ల చేనేత సహకార సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులకు శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మాచర్ల గ్రామంలో మొన్న జరిగిన చేనేత సహకార ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్యానేల్ మొత్తం 9 మంది అభ్యర్థులకు గాను 6 మంది విజయం సాధించి,చేనేత సహకార సంఘాన్ని దీ=హా పార్టీ కైవసం చేసుకుంది... ఈ సందర్భంగా మాచర్ల చేనేత సహకార సంఘం సభ్యులకు బాసు హనుమంతు నాయుడు గారు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.....

ఈ కార్యక్రమంలో సర్పంచు సాకి డేవిడ్,ఉప సర్పంచు బాసు గోపాల్, నూర్ పాషా,కిష్టప్ప,యు. తిరుమలేష్, రాజు నాయుడు,ఉరుకుందు శెట్టి, రాజ్ గోపాల్, నాయుడు,రాజు,వీరేష్,నర్సింలు, హరికృష్ణ, జయన్న, గోవిందు, అంజి, వెంకటేష్, రాము,మరియు చేనేత సహకార సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు....

# వరుస నేరాలకు పాల్పడుతున్న ఫిర్దోష్ ఏ కద్దు ఏ కదీమ్ ఖాన్‌పై పీడీ యాక్ట్ నమోదు.

- ఇప్పటివరకు 25 కేసుల్లో నిందితుడిగా నమోదు.
- హత్య, ఇంటి చోరీలు, దొంగతనాలు, దోపిడీ, బెదిరింపులు, శారీరక దాడుల కేసుల్లో ప్రధాన నిందితుడు.
- పదేపదే నేరాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న నిందితుడిపై కఠిన చర్య.
- ఇప్పటికే జైలులో ఉన్న నిందితునికి పీడీ యాక్ట్ పత్రాలు అందజేత.
- ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా




**సి కే న్యూస్**

**నిందితుడి వివరాలు:**
ఫిర్దోష్ ఏ కద్దు ఏ కదీమ్ ఖాన్ (29) ౦/శీ గుల్ మహమ్మద్, బంగారిగూడ గ్రామం, ఆదిలాబాద్ మండలం.

ఆదిలాబాద్ జిల్లా పరిధిలో వరుసగా హత్యలు, ఇంటి చోరీలు, దొంగతనాలు, దోపిడీలు, బెదిరింపులు, శారీరక దాడులకు పాల్పడుతూ ప్రజల్లో భయభ్రాంతులు సృష్టిస్తున్న ఫిర్దోష్ ఏ కద్దు ఏ కదీమ్ ఖాన్ పై పీడీ యాక్ట్ (గ్రాతీవజవత్ఱజవ ణవ్వవత్ఱశీఅ ాావ్) నమోదు చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడిపై ఇప్పటివరకు దాదాపు 25 కేసులు నమోదు అయ్యాయి. వీటిలో హత్య కేసులు, ఇంటి చోరీలు, దొంగతనాలు, దోపిడీ, బలవంతపు వసూళ్లు (ఎక్స్‌టార్షన్), శారీరక దాడులకు సంబంధించిన కేసులు ఉన్నాయి. పలు కేసుల్లో అరెస్టై జైలు శిక్ష అనుభవించినప్పటికీ, విడుదల అనంతరం తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకుండా మళ్లీ నేరాలకు పాల్పడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాడు. నిందితుడిపై గతంలో ఆదిలాబాద్ వన్‌టౌన్, ఆదిలాబాద్ రూరల్, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లలో వివిధ నేరాలకు సంబంధించి కేసులు నమోదు కాగా, కొన్ని కేసుల్లో కోర్టు ద్వారా శిక్ష పడింది, మరికొన్ని కేసులు విచారణలో ఉన్నాయి. ఇటీవల కూడా వరుసగా కొత్త నేరాలకు పాల్పడిన నేపథ్యంలో, ప్రజల శాంతిభద్రతలకు ముప్పుగా మారిన అతనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేశారు. ప్రస్తుతం జైలులో ఉన్న నిందితునికి అక్కడే పీడీ యాక్ట్ పత్రాలను అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా మాట్లాడుతూ, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే విధంగా పదేపదే నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేరాలను ఏ మాత్రం ఉపేక్షించబోమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా నేర కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో మారుతున్న గ్రామాల రూపురేఖలు....

### మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని దాసరి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

మల్దకల్ మండలం దాసరి పల్లి గ్రామంలో సర్వేష్ కు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారు కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం గారికి మంత్రి గారికి మా ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీలు రాజారెడ్డి,విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి, సర్పంచ్ వెంకటేష్, నాయకులు దివాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మైలగడ్డ చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1వ వృషు సాండా స్టేట్ కప్ (బాయ్స్ అండ్ గర్ల్స్ ) పోటీలను ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు...




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్ నందు 1వ వృషు సాండా స్టేట్ కప్ (బాయ్స్ అండ్ గర్ల్స్ ) పోటీలను ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు.

ఫైనల్ మ్యాచ్ ను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది...

ఈ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా మెడల్స్ ను అందించడం జరిగింది .

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...

గద్వాల జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా 1వ వృషు సాండా స్టేట్ కప్ (బాయ్స్ అండ్ గర్ల్స్ ) పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఎన్నో రకాల క్రీడాకారుల పోటీలను క్రికెట్, కబడ్డీ కోకో, ఫుట్ బాల్ వంటి క్రీడలను చూడడం జరిగింది. ఫస్ట్ టైం 1వ వృషు సాండా స్టేట్ కప్ ప్రదర్శనను చూస్తుంటే సినిమాలో చూసే విధంగా కనిపిస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల జట్లు పాల్గొన్న ఈ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయని తెలిపారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత పొంది ఉండాలి క్రీడల వల్ల మానసిక దృఢత్వం పెరుగుతుంది శ్రద్ధ జ్ఞాపకశక్తి పెరుగుతుంది తెలిపారు.

పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని కోరారు..

ఈ క్రీడా ప్రాంగణంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్, పూడూర్ కృష్ణ నాయకులు మోసిన్, బొట్టు సుధాకర్, ఇసాక్, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, వినోద్, కిరణ్, కిట్టు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని గ్రామం లోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మడుపల్లి భాస్కర్ గౌడ్ .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామంలో గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు మంజూరు కావడం జరిగింది ఈ చెక్కులను చింతకాని గ్రామ మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ మరియు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కమ ఎండపల్లి శ్రీనివాసరావు చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని రామారావు గారు
వీరి చేతుల మీదుగా
తూము శ్రీనివాసరావు కి 45.500 వందల రూపాయల చెక్కును మరియు గుత్తికొండ నిర్మల కుమారి కి 10.500 రూపాయల చెక్కును మరియు వెంపటి లక్ష్మి గారికి 60 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగింది

ఈ యొక్క కార్యక్రమంలో నామవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం సూత్రపు రాంబాబు తూము ప్రభాకర్ చింతకాని మండల యూత్ సెక్రటరీ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఇసకల సైదేశ్వర రావు ఇట్ట శ్రీనివాసరావు తదితరులు చెక్కును వారికి అందించడం జరిగింది

## విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట

**గురుకుల పాఠశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు**



**పాలకుర్తి,(సి కే న్యూస్) ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల ప్రాంగణంలో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ చొరవ తీసుకుని చర్యలు చేపట్టించారు. సర్పంచ్ ఆదేశాల మేరకు డోజర్‌తో పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని పూర్తిస్థాయిలో తొలగించి పరిశుభ్రత కల్పించారు. వర్షాకాలంలో పాములు, విషపురుగుల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించడమే ఈ చర్యల ఉద్దేశమని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన పారిశుద్ధ్య చర్యలను నిరంతరం కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు రాణి, సిబ్బంది, విద్యార్థులు గ్రామపంచాయతీ చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అభినందిస్తూ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పొద్దుటూరులో ఘనంగా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభం చేసిన: కూరపాటి కిషోర్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** పొద్దుటూరు గ్రామానికి చెందిన ఎస్.కె. సైదులు -- ఫిరంభి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం, ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ముఖ్య అతిథిగా హాజరైన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో.. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నం బ్రహ్మాచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నున్న నాగయ్య, మూడో వార్డు సభ్యుడు కూరపాటి నరసింహారావు, ఐదో వార్డు సభ్యుడు మొగిలి కృష్ణయ్య, సీనియర్ నాయకులు తూములూరి ముత్తయ్య, ఎస్.కె. పుల్ల సాహెబ్ పాల్గొని గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ సొంతింటి కలను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.ం

## నాగులవంచలో శ్రీ సత్యసాయి ప్రేమతరు కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అంబటి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నాగులవంచ గ్రామంలోని శ్రీ సత్యసాయి ప్రేమామృత విద్యానికేతన్ ప్రాంగణంలో యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తొలి మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ సత్యసాయి సేవా సమితి, ఖమ్మం కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ దమ్మాలపాటి సుధాకరరావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు, పెద్దలు తేలుకుంట్ల శ్రీనివాసరావు, గునుగుంట్ల లక్ష్మారెడ్డి లతో పాటు, కార్యవర్గ సభ్యులు, సమితి బాధ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువ నాయకత్వానికి గౌరవం...

### టీఎల్‌పేట సర్పంచ్ ప్రవీణ్‌కు ఘన సన్మానం



**సి కే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 13 2026:** మండలంలోని టీఎల్‌పేట గ్రామ సర్పంచ్ ప్రవీణ్‌ను కారేపల్లి సేవా సైన్యం ఆధ్వర్యంలో, సేవా సైన్యం నాయకుడు సురేష్ నాయక్ ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో సర్పంచ్ ప్రవీణ్ చేస్తున్న సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సర్పంచ్ ప్రవీణ్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ, తనను సన్మానించిన సురేష్ నాయక్‌తో పాటు కారేపల్లి సేవా సైన్యం సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శకంగా సేవలందిస్తానని అన్నారు.

సన్మాన కార్యక్రమం అనంతరం సురేష్ నాయక్ సర్పంచ్ ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు కారేపల్లి సేవా సైన్యం తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కారేపల్లి సేవా సైన్యం సభ్యులు సాయి, రవి బదావత్, అజయ్, ఏ. సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్)కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి...

**మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**



**పెబ్బేరు జూలై12 ( సి కే న్యూస్)** పెబ్బేరు మండల కేంద్రంలో జి సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పించి విజయవంతం చేయాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు, ఓటరు జాబితాలో పేరు లేకపోయిన వారు, చిరునామా మార్పు, పేరు లేదా ఇతర వివరాల సవరణ, తొలగింపు వంటి సేవలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా పొందవచ్చని తెలిపారు. ఓటరు జాబితా పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ప్రజలకు ఈ కార్యక్రమంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ చేపట్టిన ఆటో ప్రచారం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి వార్డు, ప్రతి వీధి, ప్రతి కాలనీకి ఈ ప్రచారం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, బాధ్యతాయుతమైన ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం తప్పనిసరి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, నాయకులు యుగంధర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, సత్యనారాయణ, మల్లేష్, రామన్ గౌడ్, రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి అన్నదానం... మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా 'ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్'



**సి కే న్యూస్ ఖమ్మం.** ఖమ్మం పట్టణంలోని సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్, మంగళగూడెం ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలు, నిరాశ్రయులకు ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట భోజనం అందించి మానవత్వాన్ని చాటారు. ప్రతి నెలా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా ఆహార పొట్లాలు పంపిణీ చేస్తూ వారి ఆకలి తీర్చడం విశేషం. ఈ సేవా కార్యక్రమానికి దున్న వినీత్ రాజ్ -- విజయశ్రీ దంపతులు ఆర్థిక సహాయం అందించి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆకలితో బాధపడే ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాదిన్ని వీరబాబు ఆనంద్ పాల్, ట్రెజరర్ మాధవి, తోకల వెంకన్న, రుద్ర రేణుక, తోకల లక్ష్మి, సాదిన్ని పద్మమ్మ, లింగనబోయిన స్వాతి, తోకల మాధవి, ఇడిపి పుష్పతో పాటు పలువురు మహిళలు పాల్గొని ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. సమాజంలో ఆకలితో ఉన్నవారికి అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను స్థానికులు అభినందించారు.

## కొంపల్లి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల జోరు!:





**సాయిబాబా నగర్ శివాలయం వెనుక నిబంధనలకు విరుద్ధంగా అంతస్థులు:**
**అనుమతులకు మించి జీ ప్లస్ 3' బిల్డింగులు నిర్మిస్తున్నా పట్టించుకోని అధికారులు:**
**మామూళ్ల మత్తులో యంత్రాంగం!:**

**కుత్బుల్లాపూర్ జులై12 సి కే న్యూస్ ప్రతినిధి** కొంపల్లి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని సాయిబాబా నగర్ డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి, అనుమతులకు మించి అదనపు అంతస్థులను నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సాయి బాబా నగర్ డివిజన్ సాయిబాబా నగర్ చౌరస్తా సమీపంలోని శివాలయం వెనుక వైపు నిబంధనల ఉల్లంఘనలు పరాకాష్టకు చేరాయి.

పక్కపక్కనే అక్రమ నిర్మాణాలు:

సాయిబాబా నగర్ శివాలయం వెనుక భాగంలో ఒకదాని పక్కన ఒకటి వరుసగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఎలాంటి సెట్‌బ్యాక్‌లు వదలకుండా ఈ భవనాలను నిర్మిస్తున్నారు. కనీస అనుమతులు లేకుండా, ఉన్నా వాటిని అతిక్రమిస్తూ పక్కపక్కనే బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

జీ ప్లస్ 3 అదనపు అంతస్థులతో శివాలయం వెనుక వైపు ఉన్న గల్లీల్లో కాసింత స్థలంలో సైతం 'జీ ప్లస్ 3 నిర్మాణాలను ముమ్మరంగా సాగిస్తున్నారు. సాధారణంగా ఆయా రోడ్ల వెడల్పును బట్టి ఒకటి లేదా రెండు అంతస్థులకే అనుమతి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా మూడేసి, నాలుగేసి అంతస్థులను నిర్మిస్తూ కాలనీవాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పలువురు భాహటంగా చర్చించుకుంటున్నారు. భవిష్యత్తులో ఈ అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, తాగునీరు, రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం?:

కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్ల వ్యవహారం నడిచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి పరిశీలనకు రావాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు! ఇప్పటికైనా అక్రమ కట్టడాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గూడూరు సమీపంలో చిరుత ఆనవాళ్లు

**అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ సూచన**




**మహబూబాబాద్,(సి కే న్యూస్) ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్** : గూడూరు మండల కేంద్ర సమీపంలోని కోడి చెరువు ప్రాంతంలో చిరుతపులి సంచరించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వ్యవసాయ క్షేత్రంలో గుర్తించిన పాదముద్రలు ప్రాథమికంగా చిరుతపులివేనని అటవీశాఖ అధికారులు వెల్లడించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) ప్రసాద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం ఓ రైతు తన పొలం వద్దకు వెళ్లగా సమీపంలోని దట్టంగా పెరిగిన జీలుగు మొక్కల్లో ఏదో జంతువు కదలికలను గమనించాడు. దీంతో భయాందోళనకు గురైన రైతు ఆదివారం ఉదయం ఇతర రైతులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించగా జంతువు పాదముద్రలు కనిపించాయి. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి పాదముద్రలను పరిశీలించగా, అవి ప్రాథమికంగా చిరుతపులికి చెందినవేనని నిర్ధారించారు. అయితే పూర్తి నిర్ధారణ కోసం మరింత పరిశీలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరం లేకుండా ఒంటరిగా పొలాలకు వెళ్లవద్దని, చిరుత కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ం

## తాగునీటి కొరతకు కొత్త వాటర్ పైప్ లైన్ ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్ పర్స రామచంద్రరావు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలో చిన్నమండవ గ్రామం
రాజ కాలని లో ఉన్న ,=జవీ చర్చ్ వద్ద నుండి కాసీమాల మధు ఇంటి వరకు, త్రాగు నీటి కొరత ఉందని తెలుసుకుని ,ఆ త్రాగు నీటి కొరత తీర్చుటకు కొత్త వాటర్ పైప్ లైన్ ఏర్పాటుకు ముందుండి వర్క్ చెపిస్తున్న
గ్రామ సర్పంచ్, పర్చా రామ చందర్ రావు ,ఉప సర్పంచ్ తంగిరాల మాధవి కొన్ని సంవత్సరాలుగా
త్రాగు నీటి తో ఇబ్బంది పడుతున్న మాకు
త్రాగు నీటి నీ అందించుట కొరకు మీరు చేస్తున్న కృషి కి
సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కి
కృతజ్ఞతలు తెలియజేసిన చిన్న మండవ ఎస్సీ కాలని ప్రజలు
ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వయనాడ్‌ను రాజకీయ మనుగడ కోసమే వాడుకుంటున్నారు

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించింది. కేరళలోని వయనాడ్‌లో ఇటీవల జరిగిన కొండ చరియలు విరిగిపడిన ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ఇద్దరూ వెళ్లలేదని ఆరోపించింది. జులై 7న కేరళలోని వయనాడ్ జిల్లాలో అనక్కంపోయిల్- మెప్పాడి ట్విన్ ట్యూబ్ టన్నెల్ ప్రాజెక్ట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా- ప్రస్తుతం వయనాడ్ లోక్‌సభ ఎంపీగా ఉన్న ప్రియాంక గాంధీ వాద్రా, గతంలో అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన రాహుల్ గాంధీ ఇద్దరూ బాధిత కుటుంబాల్ని పరామర్శించేందుకు వెళ్లలేదని విమర్శించారు. 'సోషల్ మీడియాలో ఒక సంతాప సందేశం పోస్ట్ చేయడం తప్ప బాధితుల వద్దకు వెళ్లి వారిని ఓదార్చే ప్రయత్నం కూడా చేయలేదు. మీరు రాజకీయ పర్యటకులు మాత్రమే. ప్రజలకు అవసరమైన సమయంలో కనిపించరు. అందుకే మీరు పార్ట్ టైమ్ రాజకీయ నాయకులు. ఇది నిజంగా సిగ్గుచేటు' అని తుహిన్ సిన్హా వ్యాఖ్యానించారు. వయవాడ్‌ను గాంధీ కుటుంబం కేవలం తమ రాజకీయ మనుగడ కోసం, రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 2024 జులైలో వయనాడ్‌లో జరిగిన భారీ కొండ చరియల విపత్తులో వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను కూడా ఆయన ప్రస్తావించారు. అప్పట్లో కూడా రాహుల్ గాంధీ ఆలస్యంగా అక్కడికి వెళ్లారని, ఇప్పుడు మరోసారి ప్రజలు కష్టాల్లో ఉన్న



సమయంలో నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.

**వయనాడ్‌లో రాహుల్ గాంధీ అసలేం చేశారు?**

రాహుల్ 2019లో వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికై, తర్వాత రాయ్‌బరేలీ నుంచి గెలిచిన వెంటనే వయనాడ్‌ను వదిలేశారని అన్నారు సిన్హా. అమేథీ కూడా దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోలేదని, అందుకే రాహుల్ చివరకు ఆ నియోజకవర్గాన్ని కూడా వదిలి వెళ్లాల్సి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు ప్రియాంక గాంధీ కూడా భవిష్యత్తులో దిల్లీకి దగ్గరగా మరో సురక్షితమైన నియోజకవర్గం దొరికితే వయనాడ్‌ను వదిలేస్తారని ఆరోపించారు. పర్యావరణం పరంగా అత్యంత సున్నితమైన ప్రాంతమైన వయనాడ్‌లో కొండ చరియల ప్రమాదాల్ని తగ్గించేందుకు రాహుల్ గాంధీ ఎంపీగా ఉన్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని బీజేపీ ప్రశ్నించింది. 2019 నుంచి 2024 వరకు ఎంపీగా ఉన్నా పర్యావరణ పరిరక్షణ, విపత్తు నివారణ చర్యల విషయంలో గాంధీ కుటుంబం విఫలమైందని విమర్శించింది.

**'మోదీ ప్రతిష్ఠ పెంచుతుంటే రాహుల్ కుట్రలు చేస్తున్నారు'**

మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేపట్టిన విదేశీ పర్యటనలతో భారత్‌కు దౌత్య పరంగా గొప్ప విజయాల్ని తీసుకొచ్చారని బీజేపీ ప్రశంసించింది. ఇదే సమయంలో విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీపై విమర్శలు చేసింది. బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ- ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ద్వారా భారత ప్రతిష్ఠను మరింత పెంచారని అన్నారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో స్వయంగా మోదీ విధానాల్ని అనుసరిస్తున్నానని చెప్పడం, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ భారతదేశంలో మోదీ నాయకత్వంలో వచ్చిన మార్పుల్ని ప్రశంసించడం వంటి అంశాల్ని సంబిత్ పాత్రా ప్రస్తావించారు. అంతర్జాతీయ వేదికపై భారత్‌కు గౌరవం మరింత పెరిగిందని, పలు దేశాలతో సంబంధాలు బలోపేతం అయ్యాయని అన్నారు. 'ప్రధాని మోదీ దేశానికి విజయాల్ని తీసుకొచ్చారు. ఇదే సమయంలో విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ మూసివేసిన గదుల్లో దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారేమో?' అంటూ సంబిత్ పాత్రా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జులై 10న ప్రయాగ్ రాజ్‌లో జరగాల్సిన రాహుల్ గాంధీ కార్యక్రమం వాయిదా పడిందని, పట్నాలోని మరో కార్యక్రమం కూడా రద్దైందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన లండన్, ఐస్‌లాండ్, జర్మనీ వంటి దేశాల్లో పర్యటిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఫలితాల్ని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారని, ప్రతిపక్షాలు కూడా వాటిని గుర్తించాలని సంబిత్ పాత్రా సూచించారు.

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్

దేశ రక్షణ రంగంలో మరో కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితమైన క్షిపణుల తయారీలో ఇకపై ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా భారత రక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్, దేశ సాయుధ బలగాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యతో స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం పెరగడంతో పాటు రక్షణ ఎగుమతులు కూడా మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని క్రమంగా పెంచుతోంది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకాదళానికి అవసరమైన పరికరాల తయారీలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించింది. ఇప్పుడు అత్యంత వ్యూహాత్మకంగా భావించే క్షిపణుల తయారీలోనూ ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)పై ఉన్న ఉత్పత్తి భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత సాయుధ బలగాలతో పాటు మిత్రదేశాల నుంచి కూడా స్వదేశీ రక్షణ ఉత్పత్తులకు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. అయితే ఆ అవసరాలన్నింటినీ ఒక్క బీడీఎల్ మాత్రమే తీర్చడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ కంపెనీలను కూడా తయారీ ప్రక్రియలో భాగం చేయాలని కేంద్రం ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. మొదటి దశలో గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీకి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఐకామ్, అదానీ గ్రూప్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొనే అవకాశం ఉందని సమాచారం.

అస్త్ర మార్క్-2 క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. ఇది దృశ్య పరిధికి అవతల ఉన్న లక్ష్యాలను కూడా సమర్థంగా ఛేదించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. చైనా అభివృద్ధి చేసి పాకిస్థాన్‌కు అందించిన ప్లా-15జు దీర్ఘశ్రేణి క్షిపణికి దీటుగా ఈ క్షిపణిని రూపొందించారు. భారత వైమానిక దళంలోని తేజస్ మార్క్-1ఏ, మిగ్-29, సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణిని అనుసంధానించనున్నారు. భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర క్షిపణిపై విదేశీ దేశాలు కూడా



ఆసక్తి చూపుతున్నాయి. ఇండోనేసియా ఇప్పటికే ఈ క్షిపణిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో భవిష్యత్తులో రక్షణ ఎగుమతులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అస్త్ర మార్క్-2తో ప్రారంభమయ్యే ఈ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తర్వాత మరింత విస్తరించాలని కేంద్రం యోచిస్తోంది. రెండో దశలో ప్రళయ్ వంటి శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కూడా ప్రైవేట్ రంగానికి అవకాశం కల్పించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణి అత్యాధునిక సాంకేతికతతో రూపొందింది. డబుల్ ఇంజిన్ వ్యవస్థతో పనిచేసే ఈ క్షిపణి ధ్వని వేగానికి ఆరు రెట్లు అధిక వేగంతో ప్రయాణించి సుమారు 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. భవిష్యత్తులో భారత సైన్యానికి ఇది కీలక ఆయుధంగా మారనుంది.

ప్రస్తుతం దేశ రక్షణ వ్యవస్థలో దీర్ఘశ్రేణి భూతల లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, నెక్ట్స్ జనరేషన్ బ్రహ్మోస్, 300 కిలోమీటర్ల పరిధి కలిగిన దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ పినాక వంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను కూడా భారత్ అభివృద్ధి చేస్తోంది. వీటితో పాటు ప్రళయ్ క్షిపణి కూడా భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఇటీవలి కాలంలో జరిగిన సైనిక పరిణామాలు కూడా క్షిపణుల ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చూపించాయి. ఆపరేషన్ సిందూర్‌తో పాటు ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో క్షిపణులు, డ్రోన్లు మౌలిక సదుపాయాలపై ఎంతటి ప్రభావం చూపగలవో ప్రపంచం గమనించింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం రక్షణతో పాటు దాడి చేసే సామర్థ్యాన్ని కూడా వేగంగా పెంచే చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన ఐదు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల్లో ఐదో వ్యవస్థ ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే దేశ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు మరో ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను ఆత్మాహుతి డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణుల దాడుల నుంచి రక్షించేందుకు రష్యాకు చెందిన పాంట్‌సిర్ గగనతల రక్షణ వ్యవస్థను కూడా వినియోగించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# నకిలీ 'బనారసీ' చీరల ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన వారణాసిలోని బనారసీ పట్టు చీరల పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశ విదేశాల నుంచి లక్షలాది మంది బనారసీ చీరల్ని కొనుగోలు చేస్తున్నప్పటికీ వాటిని నేసే నేత కార్మికుల జీవితాలు మాత్రం దయనీయంగా మారాయి. కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో నేతన్నల బతుకులు మాత్రం ఛిద్రమవుతున్నాయి. ఈ రంగంలో నకిలీ బనారసీ చీరల మార్కెట్ విస్తరించడంతో అసలైన బనారస్ చీరలకు డిమాండ్ తగ్గి వేలాది, లక్షలాది కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతున్నాయి. వారణాసి టెక్స్‌టైల్ పరిశ్రమలోని చీకటి కోణాన్ని, నేతన్నల కన్నీటి గాథలు ఈటీవీ భారత్ తీసుకొచ్చింది. వారణాసిలోని సరయ్యా, జలాలిపురా, లోహ్తా, కాటన్ మిల్ వంటి ప్రాంతాలు ఒకప్పుడు బనారసీ చీరల తయారీకి ప్రధాన కేంద్రాలుగా ఉండేవి. వేల సంఖ్యలో పవర్‌లూమ్ యంత్రాలు నిరంతరం పనిచేస్తూ ఉండేవి. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పరిశ్రమకు చెందిన వర్గాల అంచనా ప్రకారం సుమారు 50 వేల నుంచి 60 వేల వరకు పవర్‌లూమ్ యంత్రాలు పనిచేయకుండా నిలిచిపోయాయి. దీంతో 4 లక్షల మందికిపైగా నేత కార్మికులు తమ సంప్రదాయ వృత్తిని వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం లేదా ఇతర చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.



**నకిలీ బనారసీ చీరలే అసలు సమస్య**

ఈటీవీ భారత్ దీనికి సమాధానాలు తెలుసుకునే ప్రయత్నంలో అసలు కారణం బయటపడింది. అదే బనారసీ చీరల ఫేక్ మార్కెట్. అవును నేత కార్మికులు, వ్యాపార సంఘాల ప్రతినిధుల అభిప్రాయం ప్రకారం పరిశ్రమ సంక్షోభానికి ప్రధాన కారణం నకిలీ బనారసీ చీరల విక్రయమే. సూరత్ సహా ఇతర రాష్ట్రాల్లో తయారయ్యే నకిలీ చీరలను బనారసీ చీరలుగా చలామణీ చేస్తున్నారు. రూపంలో ఈ నకిలీ చీరలు అసలైన వాటిని పోలి ఉండటంతో వినియోగదారులు తేడా గుర్తించలేక మోసపోతున్నారు. ఇలా మార్కెట్లో నకిలీల హవా పెరగడంతో కష్టపడి నేసిన అసలైన బనారసీ చీరలకు సరైన ధర దక్కడం లేదు. పెరిగిన ఖర్చులు- తగ్గిన ఆదాయం

నకిలీ చీరల ముప్పుతో పాటు విద్యుత్ ఛార్జీలు, ముడి సరుకుల ధరలు పెరగడం కూడా నేత కార్మికుల్ని కోలుకోకుండా దెబ్బతీస్తోంది. ఒకప్పుడు చీరలు నేస్తూ కుటుంబాల్ని పోషించిన అనేక మంది ఇప్పుడు పొట్టకూటి కోసం ఇతర వృత్తుల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చీరలు నేయడం మానేసి ప్రస్తుతం కిరాణా దుకాణం నడుపుకుంటున్న షంషేర్ మాట్లాడుతూ- '16 నెలల కిందటి వరకు చీరలు నేసేవాడిని. కానీ పని పూర్తిగా తగ్గిపోయింది. రోజుకు రూ. 200 తో కుటుంబాన్ని పోషించడం అసాధ్యంగా మారింది. పిల్లల్ని మంచి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివించేవాళ్లం. ఇప్పుడు పరిస్థితి బాలేక మదర్సాలో చదివించాల్సి వస్తోంది. అందుకే ఈ వృత్తిని వదిలేయాల్సి వచ్చింది.' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**80 శాతం వ్యాపారంపై ప్రభావం**

నకిలీ చీరల కారణంగా సంప్రదాయ బనారసీ చీరల ప్రతిష్ఠ దెబ్బతింటోందన్నారు బనారసీ చీరల వ్యాపారి రాకేష్. వారణాసికి వచ్చే పర్యటకులు షాపుల్లో కనిపించే ప్రతి చీరను అసలైన బనారసీ చీరగానే భావించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీంతో వినియోగదారులు మోసపోతుండగా, ఒరిజినల్ చీరల వ్యాపారం దాదాపు 80 శాతం వరకు ప్రభావితమైందన్నారు.

## అక్టోబర్ 27న ఇజ్రాయేల్‌లో ఎన్నికలు.. నెతన్యాహు ప్రభుత్వానికి ఆఖరి రోజు అదే..!



పశ్చిమాసియాలో యుద్ధం, అస్థిర పరిస్థితులు కొనసాగుతుండగానే ఇజ్రాయేల్‌లో సార్వత్రిక ఎన్నికలకు తెరలేవనుంది. ఈ ఏడాది అక్టోబర్ 27న ఆ దేశంలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్ ప్రభుత్వం నాలుగేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నందున ఎలక్షన్లకు సమయం వచ్చిందని ఆదివారం ఇజ్రాయేల్ మీడియా తెలిపింది. నెతన్యాహు ప్రభుత్వం జూలై 17 వరకే కొనసాగనుంది. ఇజ్రాయేల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం మరో నాలుగు రోజులే ఉండనుంది. దాంతో, అధికార లికుడ్ పార్టీ సీనియర్ నాయకుడు అఫిర్ కట్జ్ టైమ్స్ ఇజ్రాయేల్ వార్త సంస్థతో మాట్లాడుతూ.. అక్టోబర్ 27న ఎన్నికలు ఉంటాయని వెల్లడించాయి. 1988 తర్వాత షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లకు జరుగనున్న మొట్టమొదటి ఎన్నికలు ఇవే. అంతేకాదు గత 50 ఏళ్లలో పూర్తికాలం అధికారంలో కొనసాగిన ప్రభుత్వంగా బెంజమిన్ నెతన్యాహు సర్కార్ గుర్తింపు సాధించనుంది.

**జూలై 17 నుంచే**

జూలై 17 నుంచే ఎన్నికల ప్రక్రియ మొదలవ్వనుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా సెప్టెంబర్ 7 కల్లా సిద్ధం కానుందని ఇజ్రాయేల్ మీడియా పేర్కొంది. 120 ఎంపీ స్థానాలకు 61 సీట్లు గెలుపొందిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే.. నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్ పార్టీకి, గడి ఐసెన్‌కోట్ సారథ్యంలోని యషార్ పార్టీకి ఎన్నికల్లో తలా 23 సీట్లు వస్తాయని ఓ మీడియా సంస్థ అంచనా వేసింది. మరో సంస్థ మాత్రం ఐసెన్‌కోట్ పార్టీకి సంపూర్ణ ఆధిపత్యం లభిస్తుందని తెలిపింది.

## ఇరాన్ ప్రతీకార చర్యలు



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హర్మూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది. రెండో దశలో ఖతార్‌లోని అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ కేంద్రాలను ధ్వంసం చేశామని పేర్కొంది. మూడో దశలో ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న అమెరికా లాజిస్టికల్ కేంద్రాలపై భారీ దాడి చేశామని తెలిపింది. ఇరాన్ సైన్యం కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై కమికాజే డ్రోన్లతో దాడులు చేసిందని, రాడార్ సైట్లు, ఆయుధ డిపోలను ధ్వంసం చేసిందని వెల్లడించింది. అమెరికా మళ్లీ దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. అమెరికా జోక్యం ఆగే వరకు హర్మూజ్ జలసంధి మీదుగా ఏ నౌకనూ అనుమతించబోమని స్పష్టం చేసింది.

## మంత్రిగారికే షాక్..



సాధారణ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు మారువేషంలో బయలుదేరిన కర్ణాటక రవాణా శాఖ మంత్రి భైరతి సురేశ్‌కు చేదు అనుభవం ఎదురైంది. టికెట్ కోసం చిల్లర లేకపోవడంతో ఓ బీఎంటీసీ బస్సు కండక్టర్ ఆయన్ను బస్సు దిగిపొమ్మన్నారు. ఈ సంఘటన బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది.

**అసలేం జరిగిందంటే..!**

మంత్రి భైరతి సురేశ్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన మాస్క్ ధరించి, సాధారణ ప్రయాణికుడిలా హెబ్బాల్ నుంచి నాగశెట్టిహళ్లి వెళ్లేందుకు బీఎంటీసీ బస్సు ఎక్కారు. రెండు టికెట్లు కొని, కండక్టర్‌కు రూ. 100 నోటు ఇచ్చారు. అయితే, కండక్టర్ చిల్లర ఇవ్వాలని అడగ్గా, తన వద్ద లేదని మంత్రి బదులిచ్చారు. దీంతో తన వద్ద కూడా చిల్లర లేదని, సరిగ్గా డబ్బులు చెల్లించలేకపోతే బస్సు దిగిపోవాలని కండక్టర్ స్పష్టం చేశారు. మంత్రి మాస్క్ ధరించి ఉండటంతో కండక్టర్ ఆయన్ను గుర్తుపట్టలేకపోయారు. దీనిపై మంత్రి ఏమీ మాట్లాడకుండా మౌనంగా బస్సు దిగిపోయారు. అనంతరం నాగశెట్టిహళ్లి నుంచి కొద్ది దూరం ప్రయాణించేందుకు మంత్రి ఓ ఆటో ఎక్కారు. మీటర్‌లో ఛార్జీ రూ. 30 చూపించగా, డ్రైవర్ రూ. 36 డిమాండ్ చేశాడు. ఎందుకని ప్రశ్నించగా.. మీటర్‌ను త్వరలో సరిచేయిస్తానని సమాధానమిచ్చాడు. చివరికి మంత్రి అతనికి రూ. 40 ఇచ్చి ఆటో దిగారు. ఈ తనిఖీ ద్వారా ప్రజా రవాణాలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను మంత్రి స్వయంగా తెలుసుకున్నారు.



పూజా హెగ్డే గ్రేస్, గ్లామర్ మరియు పెరుగుతున్న స్టార్‌డమ్

# ఆ విషయంలో అనుష్క ఎన్నడు చింతించలేదా?



కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు బాలీవుడ్ నుండి వచ్చిన భారీ అవకాశాలను తిరస్కరించడం అంటే సాధారణ విషయం కాదు. -బాహుబలి-, -రుద్రమదేవి- వంటి చిత్రాలతో పాన్-ఇండియా స్టార్‌డమ్ అనుభవిస్తున్న సమయంలో అనుష్క శెట్టికి హిందీ పరిశ్రమ నుంచి వరుస ఆఫర్లు వచ్చాయి. అయితే అప్పటికే తెలుగులో బిజీగా ఉండటం.. ఇతర కమిట్‌మెంట్ల వల్ల ఆ అవకాశాలను పక్కన పెట్టారు. కాలక్రమేణా పరిస్థితులు మారాయి. ఇప్పుడు అదే టాలీవుడ్ అనుష్కను పక్కనబెట్టింది. ప్రస్తుతం బాలీవుడ్ ఆఫర్లు కూడా రాలేదు.ఇలాంటి పరిస్థితుల్లో ఏ నటి అయినా? అయ్యో బాలీవుడ్ అవకాశాలు అనవసరంగా వదులుకున్నానే అని వాపోతుంటారు. కానీ అనుష్క మాత్రం అలాంటి వాళ్లందరికీ భిన్నమని తెలుస్తోంది. అనుష్క వ్యక్తిత్వం చాలా ప్రత్యేకమైనది. ఆమె కెరీర్‌ను అవకాశాల సంఖ్యతో కొలవలేదు. నచ్చిన కథ, పాత్రకు ఉండే లోతు మాత్రమే ముఖ్యం. బాలీవుడ్‌లో గ్లామర్ పాత్రలు చేయడం కంటే దక్షిణాదిలో తనకంటూ బలమైన ముద్ర వేసే పాత్రలు చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే అప్పట్లో బాలీవుడ్ వెళ్లలేదే అని తానెప్పుడు బాధపడలేదన్నారు.

పరిశ్రమలో నటిగా అనుష్క స్థానం ఎంతో గౌరవప్రదమైనది. బాలీవుడ్ ఆఫర్లు రాలేదని ఆమె ఖాళీగా కూర్చోలేదు. తన స్థాయికి తగ్గట్లుగా కథా ప్రాధాన్యత ఉన్న సినిమాలపైనే దృష్టి సారించారు. మాలీవుడ్ లో -కథనార్- వంటి వైవిధ్యభరితమైన ప్రాజెక్టులను ఎంచుకోవడం చూస్తుంటే? ఆమెకు గ్లామర్ హంగుల కంటే అభినయానికి ప్రాధాన్యత ఇచ్చే కథలే ముఖ్యమని అర్థమవుతోంది. పాత అవకాశాల గురించి ఆలోచించి వర్తమానాన్ని వదులుకునే రకం కాదని నిరూపిస్తుంది. నిజానికి బాలీవుడ్ అవకాశాలు రాకపోవడం అనేది అనుష్క కెరీర్ పరంగా వైఫల్యం కాదు. అది అనుష్క ఎంచు కున్న మార్గం. దక్షిణాదిలో ఆమెకు దక్కిన ఆదరణ, అభిమానుల ప్రేమ ఏ బాలీవుడ్ స్టార్‌కు తీసిపోని విధంగా ఉంటాయి. తాను తిరస్కరించిన ఆ బాలీవుడ్ ప్రాజెక్టుల గురించి తానెప్పుడు పశ్చాత్తాపం చెందలేదు. పైగా తనకంటూ ఓ ప్రత్యేకతను నిలబెట్టుకుని ఐకానిక్ నటిగానే నేటికి కొనసాగుతున్నారు.అనుష్క స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళ్తున్నారనిపిస్తుంది. సినిమా అంటే మార్కెట్ విస్తరణ మాత్రమే కాదు. అది ఒక నటిగా తన ఆత్మ సంతృప్తి అని బలంగా నమ్ముతున్నారు. గతాన్ని తలుచుకుని బాధపడటం కంటే ముందున్న కథల గురించి ఆలోచించడంపైనే దృష్టి పెడతానంటోంది. ఈ పక్వత అనుష్కను మిగతా నటీమ ణులకు భిన్నంగా నిలబెడుతోంది. కెరీర్ అంటే అవకాశాల వేట కాదు. అదొక ప్రయాణం. అనుష్క ఆ ప్రయాణంలో తాను కోరుకున్నట్లుగానే ముందుకెళ్తున్నారు.



ఎమరాల్డ్ కార్సెట్ లుక్‌లో రాశి ఖన్నా తలదాచుకుంది

# గ్లామర్‌కు సరికొత్త అర్థం చెబుతున్న తమన్నా..

తమన్నా భాటియా కేవలం నటి మాత్రమే కాదు, స్టైల్ ఐకాన్ కూడా. తాజాగా ఆమె తన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు చూస్తుంటే గ్లామర్ అంటే కేవలం నైట్ పార్టీలకే కాదు, పగటిపూట కూడా అంతే హుందాగా ఉండొచ్చని నిరూపించారు. 'సమ్మర్ ఎస్సెన్షియల్స్' పేరుతో ఆమె పంచుకున్న ఈ లుక్, ఆమె ధరించిన ప్రత్యేకమైన నగలు ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటున్నాయి. హుందాతనం, ఆకర్షణ కలగలిసిన తమన్నా ఇంస్టాగ్రామ్ పోస్ట్ గురించి చూద్దాం..

**గ్లామర్ అంటే ఇదే:**

సాధారణంగా గ్లామర్ అంటే రాత్రివేళల్లో మెరిసిపోవడమే అనుకుంటారు. కానీ తమన్నా అభిప్రాయం వేరు. "గ్లామ్ (+శ్రీఖఎ) లోనే-ాావీ (ఉదయం) ఉంది" అంటూ ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పగటిపూట ఎంతో సహజంగా, ఎఫర్ట్‌లెస్‌గా కనిపిస్తూనే అదే సమయంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపునిచ్చేలా తన నగలను, దుస్తులను డిజైన్ చేసుకున్నానని ఆమె చెప్పుకొచ్చారు. ఈ ఫోటో షూట్‌లో ఆమె ధరించిన వైట్ ఓపెన్-నిట్ డ్రెస్ ఎంతో క్లాసీగా ఉంది.

**నగలపై తన మార్క్ సిగ్నేచర్:**

ఇక ఈ ఫోటో షూట్‌లో తమన్నా ధరించిన 'ఫ్లిక్ టి-బార్ నెక్లెస్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒక లావుపాటి గోల్డ్ చైన్, దానికి టి-బార్ పెండెంట్.. అందులో గులాబీ రంగు టూర్మాలిన్ రత్నం మెరుపులు ఆమె లుక్‌ను పెంచాయి. నగలు అనేవి కేవలం శరీరం మీద ఉండటం కాదు, శరీరంతో కలిసిపోయి ఉండాలన్నదే తన ఉద్దేశమని ఆమె తెలిపారు. వీటితో పాటు ఆమె పెట్టుకున్న పేర్-షేప్డ్ పావే డ్రాప్స్ ఉన్న ఇయర్ క్లైంబర్స్ కూడా ఆమె స్టైల్‌ను ఎంతో రిచ్‌గా చూపించాయి.

**సినిమా కెరీర్‌లో ఫుల్ బిజీ:**

తమన్నా కేవలం ఫ్యాషన్ రంగంలోనే కాదు, సినిమాల్లో కూడా ఫుల్ స్పీడ్‌తో దూసుకుపోతున్నారు. గత ఏడాది 'ఓదెల 2' తో ప్రేక్షకులను పలకరించిన ఈ మిల్కీ బ్యూటీ, 2026లో వరుస చిత్రాలతో రానున్నారు. ముఖ్యంగా సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి నటిస్తున్న 'వ్యాన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' ఆగస్టు 28న విడుదల కానుంది. ఇది ఒక భారీ పాన్-ఇండియా చిత్రంగా రూపొందుతోంది.

**బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు:**

హిందీలో కూడా తమన్నా హవా నడుస్తోంది. అజయ్ దేవగన్, సంజయ్ దత్



వంటి స్టార్ హీరోలతో 'రేంజర్' అనే యాక్షన్ సినిమాలో ఆమె నటిస్తున్నారు. వీటితో పాటు హారర్ థ్రిల్లర్ సిరీస్ 'రాగిణి వీమీా 3' మరియు రోహిత్ శెట్టి దర్శకత్వంలో రాబోయే ఒక సినిమాలో కూడా తమన్నా కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. తెలుగుతో పాటు తమిళ, హిందీ భాషల్లో ఆమె డైరీ అంతా 2026 కోసం బిజీగా మారిపోయింది.తమన్నా భాటియా తన అందం, అభినయం మరియు వ్యాపార ఆలోచనలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. తాజాగా ఆమె పంచుకున్న ఈ ఫ్యాషన్ మంత్రం ప్రతి ఒక్క అమ్మాయికి స్ఫూర్తినిచ్చేలా ఉంది. ఇక ఎప్పుడూ కొత్తగా ఏదో ఒకటి చేస్తూ ఆడియన్స్‌ను అలరించే తమన్నా, 2026లో రాబోయే సినిమాలతో ఎలాంటి హిట్లు అందుకుంటారో చూడాలి.